క్లుప్తంగా

ఎమ్మెల్యేకు వినతి



కల్వకుర్తి: పట్టణ సమీపంలోని కైలాసం గుట్ట అభివృద్ధికి సహకరించాలని కోరుతూ స్వామి వివేకానంద సేవాబృందం అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో పలువురు భక్తులు గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వినతిపత్రం అందజేశారు. గుట్టపైకి రోడ్డు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. దుర్గా ప్రసాద్, ఆనంద్‌కుమార్, వివేకానంద, మారోజు శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ బహూకరణ



అమ్రాబాద్: అచ్చంపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుడు చంద్రకుమార్ ఆర్థిక సహకారంతో గురువారం పదర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాటర్ ప్లాంట్‌ను అందజేశారు. విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించాలనే ఉద్దేశంతోనే వాటర్ ప్లాంట్ అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అచ్చంపేట లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేష్, శ్రీనివాసులు, లింగాచారి, విజయ్‌కుమార్, పోల శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

పాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పి.రాములు



నాగర్‌కర్నూల్ (బిజినేపల్లి): పాలెం వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పి.రాములు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మహబూబ్‌నగర్ ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేశారు. కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేసిన విద్యారాణి ఎంవీఎస్‌కు బదిలీ అయ్యారు.

మత్స్యకార సంఘం బలోపేతమే లక్ష్యం

తాడూరు: మత్స్యకార సంఘం బలోపేతమే లక్ష్యంగా పనిచేద్దామని ఆ సంఘం నాయకులు రామకృష్ణ, సురేష్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని బలాన్‌పల్లిలో మత్స్యకార సంఘం భవనం ఎదుట నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఐకమత్యంతో ముందుకెళ్దామన్నారు. అనంతరం మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మల్లేష్, యాదయ్య, శివుడు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలని ధర్నా

కొల్లాపూర్ రూరల్: సింగోటం రామన్నను హత్య చేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరుతూ గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాధిత కుటుంబసభ్యులు ధర్నా చేపట్టారు. మృతుడి తల్లి చంద్రకళ మాట్లాడుతూ నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. హత్య జరిగి ఏడు నెలలు గడుసున్నా నిందితులను గుర్తించపోవడంతో అనుమానాలకు తావిస్తోందన్నారు. హత్య కుట్రలో కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన మూర్తి, మహేష్‌ల హస్తం ఉందని ఆరోపించారు. పూర్తి విచారణ న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో తిరుపాలు, పట్టణానికి చెందిన మహిళలు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శికి వినతి



చారకొండ: మండలంలోని జూపల్లిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందని వివరించారు.

భక్తిభావంతో మెలగాలి

కల్వకుర్తిరూరల్: ప్రతి ఒక్కరు భక్తిభావంతో మెలగాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, బీబీజేపీ రాష్ట్ర నాయకుడు ఆచారిలు అన్నారు. గురువారం పట్టణంలోని గాంధీనగర్‌లో మైసమ్మ దేవాలయంలో వారు వేర్వేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దైవచింతనతో ప్రశాంతత కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు దుర్గాప్రసాద్, వివేకానంద, నర్సింహ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తి కోర్టు ఆవరణలో



వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో



కొల్లాపూర్ కోర్టులో



కోడేరులో..



తాడూరులో..

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



అచ్చంపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

నాగర్‌కర్నూల్: జిల్లా వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థలు, పంచాయతీ, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో ఆయా శాఖ సంబంధించిన అధికారులు, నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. నాగర్‌కర్నూల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి జెండాను ఎగురవేసి మాట్లాడారు. ఎంతో మంది త్యాగాల వల్ల స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. దీంతో అందరికి స్వేచ్ఛ, సమానత్వం హక్కులు అందుతున్నాయన్నారు. కూచుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్‌చైర్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ (బిజినేపల్లి): పాలెం వ్యవసాయ కళాశాల, ఆర్ఏఆర్ఎస్, కేవీకే, వట్టెం జవహర్ నవోదయ విద్యాలయం స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. అవయవదానంపై సల్కర్‌పేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: గ్రామాల్లో పాఠశాల విద్యార్థులు ప్రభాత భేరి నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పలు సంఘాల నాయకులు హాజరయ్యారు.

తెలకపల్లి: వాడవాడలో త్రివర్ణ పతాకం ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులు భారత మాత, భగత్‌సింగ్, మహాత్మాగాంధీ, సుభాష్‌చంద్రబోస్, చంద్రశేఖర్‌ఆజాద్, అల్లూరిసీతారామరాజు వేషధారణలో అలరించారు. విద్యార్థుల కోలాటాలు, కళాప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని వృద్ధాశ్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్డీఓ కార్యాలయం ఎదుట, ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆర్డీఓ శ్రీనునాయక్, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ ఇబ్రహీం జెండాను ఎగురవేశారు.

కల్వకుర్తి: స్వాతంత్ర్యం దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని ఉన్నత పాఠశాలలో 6,7వ తరగతులు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3 వేల చొప్పున, 8, 9 తరగతి చదువుతున్న ఒక్కో విద్యార్థికి రూ.5వేల చొప్పున మొత్త రూ.18 కోట్ల స్కాలర్‌షిప్‌లు అందజేసినట్లు కెనరా బ్యాంక్ మేనేజర్ రాఘవేంద్రకుమార్ పేర్కొన్నారు. రాజ్‌కుమార్, హెచ్ఎం ప్రసూన, పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఆస్పత్రిలో సూపరిండెంట్ శివరాం, వ్యవసాయ మార్కెట్‌లో సెక్రెటరీ భగవంతులు, సీనియర్ సివిల్ కోర్టులో జడ్జిలు శ్రీదేవి, కావ్యలు పాల్గొని జాతీయజెండాను ఎగురవేశారు. విద్యార్థులు పలు విన్యాసాలతో ఆకట్టుకున్నారు. మానవత ఫౌండేషన్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సత్యం, కౌన్సిలర్లు, కమిషనర్ ఆశ్రిత్ కుమార్‌లు, ఉన్నారు.



కొల్లాపూర్: పట్టణంలోని జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, పోలీసుస్టేషన్, ఆర్డీఓ, మండల రెవెన్యూ కార్యాలయంలో ఆయా అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా పాఠశాలలు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు ఏర్పాటు చేశారు. మెజిస్ట్రేట్ ఆర్‌వీఎస్ఎస్ మిథున్‌తేజ, కర్నె శ్రీహరి, సీఐ మహేష్, ఆర్డీఓ నాగరాజు, టీపీసీసీ నాయకులు రంగినేని జగదీశ్వరుడు, చైర్ పర్సన్ మేకల రమ్యానాగరాజు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్: మండలంలోని గ్రామాల్లో పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో ఆకట్టుకున్నారు.

అచ్చంపేట: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు భారీ జాతీయ జెండా ప్రదర్శించారు. ప్రభుత్వ కార్యాలయాల ఎదుట మహనీయుల చిత్రపటాలకు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పల్లెల్లో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.

కోడేరు: మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్‌కుమార్ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు దేశ నాయకులు వేషధారరణలో అలరించారు.



నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

తాడూరు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీఓ జ్యోతి పరుషియా, ఎస్ఐ మహేష్, సింగిల్ విండో చైర్మన్ రామచంద్ర రెడ్డి, జీహెచ్ఎం పర్వతరెడ్డి, ఏఓ సాయి రమేష్ కుమార్‌లు పాల్గొన్నారు.



ఊర్కొండ: మండల కేంద్రంలో విద్యార్థులు గ్రామ పురవీధుల గుండా ర్యాలీగా వెళ్లారు. దేశనాయకుల వేషధారణలో అలరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు హాజరయ్యారు.

బల్మూర్: ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాలను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శైలేంద్రకుమార్, ఎస్ఐ గురుస్వామి పాల్గొన్నారు.

మన్ననూర్: మాచారం, వెంకటేశ్వర్లబావి, తుర్కపల్లి, వటువర్లపల్లి, సార్లపల్లి తదితర గ్రామాల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. స్వీట్లు పంచుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. ఉమామహేశ్వర కాలనీలో ప్రాథమిక పాఠశాలతో పాటూ అదే ఆవరణలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహణలో ఉన్నాయి. మూడు జెండాలకు ముగ్గురు విద్యార్థులే హాజరయ్యారు.

లింగాల: పాఠశాల విద్యార్థులు వేకువజామున ప్రభాతభేరి నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, వ్యవసాయ శాఖ, కస్తూర్బా విద్యాలయం, గురుకుల పాఠశాల ఎదుట ఆయా శాఖల అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. ఎర్రపెంటలో ఆర్డీటీ ఆధ్వర్యంలో చెంచులు స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు.

ఉప్పునుంతల: ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆయా శాఖల అధికారులు, పాఠశాలల్లో హెచ్ఎం జెండాను ఎగురవేశారు.

చారకొండ: మండల వ్యాప్తంగా జాతీయ జెండా రెపరెపలాడింది. ఊరూరా విద్యార్థులు ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు.

పెంట్లవెల్లి: మండలంలోని మల్లేశ్వరం, పెంట్లవెల్లి, మంచాలకట్ట, జటప్రోల్, గోపులాపూర్ గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పెద్దకొత్తపల్లి: ప్రభుత్వ కార్యాలయాల ఎదుట అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

అమ్రాబాద్: మండల కేంద్రంతో పాటు, పదర మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అధికారులు జెండాను ఎగురవేశారు.

వెల్దండ: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలపై జాతీయ జెండాలను ఎగురవేసి స్వీట్లను పంచిపెట్టారు. నాయకులు తదితరులు ఉన్నారు.

దోమలపెంట: ఈగలపెంటలో 25 ఏళ్ల తర్వాత స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు.



ఊర్కొండలో..



బల్మూర్‌లో



లింగాలలో..



ఉప్పునుంతలలో..



చారకొండలో..



పెంట్లవెల్లిలో..



పెద్దకొత్తపల్లిలో..



అమ్రాబాద్‌లో..



నాగర్‌కర్నూల్‌లో..



తెలకపల్లి నెహ్రూ చౌరస్తాలో



కల్వకుర్తిలో..

సమస్యల పరిష్కారానికి కృషి

పెంట్లవెల్లి: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో కార్యకర్తలతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. కృష్ణానది తీరాన ఉన్న మల్లేశ్వరం, మంచాలకట్ట గ్రామాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోరుతూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం ఇచ్చారు. విద్యా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను వివరించారు.



మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కార్యక్రమంలో రామన్‌గౌడ్, పల్లపోతుల గోపాల్, ఎండీ కబీర్, నరసింహనాయుడు, బాలరాజు, మూలెకుమార్, రేణు, ఆసీఫ్ రవి తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



ఉప్పునుంతలలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉప్పునుంతల: పంట రుణాలను రూ. 2 లక్షల వరకు మాఫీ చేస్తూ 3వ జాబితాను విడుదల చేసిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నాయకులు నినాదాలు చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, అనంతప్రతాప్‌రెడ్డి, లింగమయ్య, నరేందర్‌రెడ్డి, లక్ష్మయ్య, భాస్కర్, శేఖర్‌గౌడ్, తిర్పతయ్యగౌడ్, శ్రీనివాసులు తదితరులు, రైతులు పాల్గొన్నారు.

పాడిరైతుల బిల్లులు చెల్లించాలి

కల్వకుర్తిరూరల్: విజయడైయిరీ పాలు పోసే పాడి రైతులకు వెంటనే బిల్లులు చెల్లించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు కిషోర్ డిమాండ్ చేశారు. గురువారం పాడి పరిశ్రమ జిల్లా అధికారి ధన్‌రాజ్ కలిసి సమస్యను విన్నవించారు. ఈ నెల 17న ఆందోళన చేస్తునట్లు పేర్కొన్నారు.



జిల్లా అధికారితో మాట్లాడుతున్న కిషోర్

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



పెద్దకొత్తపల్లి: గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వర్ అన్నారు. గురువారం పట్టణంలో గ్రామ పంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3 నెలల నుంచి పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కార్మికులకు కనీసం వేతనం రూ.26 వేల వేతనం ఇవ్వాలన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, మండల గ్రామ పంచాయతీ అధ్యక్షుడు బాలస్వామి, కార్యదర్శి చంద్రయ్య, మద్దిలేటి, మల్లయ్య, రవి, రాజేందర్, ఎల్లమ్మ, గౌరమ్మ, బాలీశ్వరమ్మ పాల్గొన్నారు.

నగదు అందజేత

చారకొండ: మండలంలోని జూపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గతేడాది పదోతరగతి ఫలితాల్లో మొదటి, ద్వితీయ గ్రేడ్‌లు సాధించిన ఎండీ నేహా, కడారి పూజ, ఆసియాలకు గురువారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గ్రామానికి చెందిన ఈదమయ్య స్మారకంగా నకినమోని వెంకటయ్య యాదవ్ రూ.3 వేల నగదును, మాజీ సర్పంచ్ జంగయ్య యాదవ్ జ్ఞాపకార్థం ఆయన మనుమడు నకినమోని అనూష యాదవ్ రూ.5 వేల నగదును పంపిణీ చేశారు.



అటెన్షన్ ప్లీజ్

నిలువెత్తు నిర్లక్ష్యం



స్తంభం చుట్టూ అల్లుకున్న తీగజాతి మొక్కలు

మండల కేంద్రం నుంచి గగ్గలపల్లి మీదుగా జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రోడ్డు తాడూరు సమీపంలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా స్తంభం చుట్టూ పిచ్చి, తీగ జాతి మొక్కలు అల్లుకున్నాయి. ఎగురుతున్న పక్షి ఆకారంలో అల్లుకుపోయాయి. దీంతో పూర్తిగా విద్యుత్ స్తంభం కనిపించకుండాపోయింది. ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

– తాడూరు

సంప్రదించవలసిన అధికారి: శ్రీరాములు, ఏఈ, తాడూరు సెల్: 94915 51979

రైతుభరోసా అమలు చేయాలి

తాడూరు: రైతుభరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల్‌నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నూతన గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి మిద్దెలు కూలి గుడిసెలలో నివాసం ఉంటున్న వారికి వెంటనే ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కుతుబుద్దీన్, కురుమయ్య, చంద్రయ్య, వెంకటస్వామి, ధర్మయ్య, జంపయ్య, ఏకాంబరంగౌడ్, వార్ల వెంకటయ్య, కౌన్సిల్ సభ్యుడు శివశంకర్, కొడన్నగౌడ్, నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాల్‌నర్సింహ